ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మారిషస్‌లో రెండు రోజుల అధికారిక పర్యటనకై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న బయలుదేరి వెళ్ళారు.
2. పాలస్తీనా శరణార్థుల కోసం 2024-25 సంవత్సరానికి గాను ఐక్యరాజ్యసమితి సహాయనిధి, ప్రజాపనుల ఏజెన్సీ UNRWAకి మన దేశం మొదటి విడతగా 2.5 మిలియన్ డాలర్లను విడుదల చేసింది.
3. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా నామినేట్ అయ్యారు.
4. స్వీడిష్ ఓపెన్ టెన్నిస్‌లో ఈరోజు బస్టాడ్ టెన్నిస్ స్టేడియంలో జరిగే పురుషుల సింగిల్స్ రౌండ్-32లో భారత ఆటగాడు సుమిత్ నాగల్, స్వీడన్‌కు చెందిన ఎలియాస్ యెమెర్‌తో పోటీ పడతారు.

-----

## JAISHANKAR-MAURITIUS

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న మారిషస్‌లో రెండు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళారు. ఈ పర్యటనలో, మంత్రి మారిషస్ ప్రధాన మంత్రి ప్రవింద్ జుగ్నాథ్‌తో సమావేశమవుతారు. మారిషస్‌లోని ఇతర సీనియర్ మంత్రులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. ఇతర ప్రముఖ మారిషస్ నాయకులతో కూడా జైశంకర్ ముచ్చటిస్తారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా పరిశీలించడానికి ఇరుపక్షాలకు అవకాశం కల్పిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశం 'సైబర్‌హుడ్

ఫస్ట్ పాలసీ', విజన్ సాగర్, గ్లోబల్ సౌత్ విధానాలు మన దేశపు నిబద్ధతకు ప్రతిబింబంగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇది బహుళ పరిమాణాల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి, ఇరుదేశాల ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి రెండు దేశాలకున్న నిరంతర నిబద్ధతను ఈ పర్యటన స్పష్టం చేస్తుందని కూడా మంత్రిత్వశాఖ తెలియచేసింది.

NSD

## INDIA-PELESTINE

పాలస్తీనా శరణార్థుల కోసం 2024-25 సంవత్సరానికి గాను ఐక్యరాజ్యసమితి సహాయనిధి, ప్రజాపనుల ఏజెన్సీ UNRWAకి మన దేశం మొదటి విడతగా 2.5 మిలియన్ డాలర్లను విడుదల చేసింది. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ప్రధాన కార్యక్రమాలు, సేవలకు మద్దతుగా 5 మిలియన్ డాలర్లను ఇవ్వడానికి భారతదేశం వాగ్దానం చేసినట్లు UN లో భారతదేశ శాశ్వత మిషన్, X పోస్టులో తెలిపింది. ఇందులో పాలస్తీనా శరణార్థులకు అందించే ఆరోగ్య సంరక్షణ, విద్య, సహాయం, సామాజిక సేవలు ఉన్నాయి. పాలస్తీనా శరణార్థులకు, వారి సంక్షేమానికి మద్దతు ఇచ్చే ప్రయత్నంలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ పాలస్తీనా శరణార్థుల సేవల కోసం 2023-24 సంవత్సరం వరకు మన దేశం 35 మిలియన్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించిందని ఆ సంస్థ పేర్కొంది.

NSD

## UNION MINISTER WATERWAYS AUTHORITY

నాగాలాండ్ జలమార్గాల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాలశాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రధాన కార్యక్రమాలను ప్రకటించారు. నిన్న నాగాలాండ్‌లోని చమౌకెడిమాలో జరిగిన భారత అంతర్ జలమార్గాల సాధికార సంస్థ - రేవులు, నౌకారవాణా జల మార్గాల మంత్రిత్వశాఖతో కలిసి నిర్వహించిన భాగస్వాముల సమావేశం సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నీఫియు రియో, ఉపముఖ్యమంత్రి యంతుంగో పాటన్ లు పాల్గొన్నారు. నాగాలాండ్ పర్యాటక మంత్రి,

టెంజెన్ ఇమ్నా వెంట; లోక్ సభ ఎంపి, ఎస్ ఎస్ జమీర్; రాజ్యసభ ఎంపీ, ఫాంగ్ నాన్ కోన్యాక్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

- ఎన్ ఎస్ డి

**MODI- TRIBUTE**

నిన్న ప్రఖ్యాత రాజకీయ నాయకుడు కె. కామరాజ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. విద్య వంటి రంగాలకు కామరాజు చేసిన కృషి ఎనలేనిదని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు, న్యాయమైన, కరుణ కలిగిన సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సామాజిక మాధ్యమం పోస్టులో నరేంద్రమోదీ అన్నారు.

NSD

**Nepal new PM**

నేపాల్ నూతన ప్రధానమంత్రిగా సిపిఎన్ - యుఎంఎల్ ఛైర్పర్సన్, 72 ఏళ్ల కెపి శర్మ ఒలి నిన్న ప్రమాణ స్వీకారం చేశారు. తాజాగా ఏర్పాటైన కూటమిలోని నాలుగు పార్టీలకు చెందిన ఇరవై ఒక్క మంది కూడా నిన్న మంత్రులుగా ప్రమాణాలు చేశారు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడేల్ వీరందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప ప్రధాన మంత్రులుగా నేపాలి కాంగ్రెస్ కు చెందిన ప్రకాష్ మాన్సింగ్, సిపిఎన్ - యు ఎం ఎల్ కు చెందిన విష్ణు ప్రసాద్ పౌడేల్ నిన్న పదవి ప్రమాణం చేశారు.

ఎన్.ఎస్.డి.

**PM Oli**

నేపాల్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేపీ శర్మ ఓలీ ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. భారత్ , నేపాల్ దేశాల మధ్య కల మైత్రి మరింత బలపడి, పరస్పర ప్రయోజనకరంగా ఉండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఓలితో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు మోదీ చెప్పారు. నేపాల్ నూతన విదేశీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్జూ రాణా దేవ్‌బా కి మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్

జయశంకర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ - భారత్ నేపాల్ బహుముఖీన సహకారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, దేవ్‌బాతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

ఎన్.ఎస్.డి.

## Kharif Crop Sown

మన దేశంలో ఖరీఫ్ పంటల సాగును ఇప్పటివరకు ఐదు వందల 75 లక్షల హెక్టార్లలో చేపట్టారు. 62 లక్షల హెక్టార్లలో పప్పుధాన్యాల సాగు చేపట్టినట్లు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా, 140 లక్షల హెక్టార్లకు పైగా నూనెగింజల సాగును చేపట్టగా ఇది గత ఏడాది ఇదే కాలంలో నూట 15 లక్షల హెక్టార్లలో నమోదైంది. గత ఏడాది కాలంలో 95 లక్షల హెక్టార్లకు పైగా సాగైన వరి పంట విస్తీర్ణం ఇప్పుడు 115 లక్షల హెక్టార్లకు పెరిగిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## REV. TRUMP - VP NOMINEE

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా నామినేట్ అయ్యారు. గత రాత్రి మిల్వాకీలో రిపబ్లికన్ నేషనల్ కమిటీ ప్రతినిధుల నుండి మెజారిటీ ఓట్లను సంపాదించిన తర్వాత ఆయన నామినేషన్ అధికారికంగా గుర్తించబడింది. 2016లో అధ్యక్ష ఎన్నికల్లో గెలిచి, 2020లో ప్రెసిడెంట్ జో బిడెన్ చేతిలో ఓడిపోయిన తర్వాత ట్రంప్ వరుసగా మూడవసారి అధ్యక్ష ఎన్నికల పోటీలో గెలిచారు. ఈ ఏడాది నవంబర్‌లో US అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఒహియో సెనేటర్ జెడి వాన్స్ ను ట్రంప్ తన వైస్ ప్రెసిడెంట్ రన్నింగ్ మేట్‌గా ప్రకటించారు. 39 ఏళ్ల వాన్స్ కు అమెరికా సైన్యంలో పని చేసిన అనుభవం ఉంది. ఆయన మాజీ వెంచర్ క్యాపిటలిస్ట్ కాగా, "హిల్‌బిల్లీ ఎలిజీ" అనే ఆత్మకథ రచయిత కూడా. శనివారం జరిగిన ర్యాలీలో డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన తర్వాత, ఎన్నికల ప్రచారం గందరగోళంలో చిక్కుకున్న సమయంలో జెడి వాన్స్ ఎంపిక జరిగింది.

## SC - HINDENBURG

అదానీ-హిండెన్‌బర్గ్ సమస్యపై దర్యాప్తు చేయడానికి సిట్ ను గాని, నిపుణుల బృందాన్నిగానీ ఏర్పాటు చేయడానికి నిరాకరిస్తూ జనవరి 3న ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రివ్యూ పిటిషన్‌ను పరిశీలించిన తర్వాత, భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ, రికార్డుల్లో ఎలాంటి తప్పు కనిపించడం లేదని పేర్కొంది. పెట్టుబడిదారుల విలువను కోల్పోయే షార్ట్ సెల్లింగ్ ఆరోపణలపై విచారణ జరపాలని సెబీ , కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇతర దర్యాప్తు సంస్థలను సుప్రీం కోర్టు ఆదేశించింది.

NSD

## SWEDISH OPEN

స్వీడిష్ ఓపెన్ టెన్నిస్‌లో ఈరోజు స్వీడన్‌లోని బస్టాడ్ టెన్నిస్ స్టేడియంలో జరిగే పురుషుల సింగిల్స్ రౌండ్-32లో భారత ఆటగాడు సుమిత్ నాగల్, స్వీడన్‌కు చెందిన ఎలియాస్ యెమెర్‌తో పోటీ పడతారు. పురుషుల డబుల్స్ పోరులో పోలాండ్‌కు చెందిన కరోల్ డ్రజ్‌వికీతో కలిసి సుమిత్ నాగల్ ఈ సాయంత్రం ఫ్రాన్స్ కు చెందిన అలెగ్జాండర్ ముల్లర్, లుకా వాన్ అస్చే జంటతో ఆడతారు. ఈ సీజన్‌లో, నాగల్ హీల్‌బ్రోన్ ఛాలెంజర్, చెన్నై ఛాలెంజర్‌తో సహా రెండు ఛాలెంజర్ టైటిళ్లను గెలుచుకున్నారు. పురుషుల స్వీడిష్ ఓపెన్ అనేది ATP టూర్ 250 టెన్నిస్ టోర్నమెంట్ కాగా, ఇది ప్రస్తుతం స్వీడన్‌లోని బస్టాడ్‌లో జరుగుతోంది.

NSD

### CROP LOANS

తెలంగాణాలో వ్యవసాయ భూమి వున్న ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల మేర రుణ మాఫీ చేసేందుకు గాను అమల్లోకి తెచ్చిన పంట రుణ మాఫీ పథకం – 2024కి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది.

PN

**UNION MINISTER WATERWAYS AUTHORITY**

Union Minister of Ports, Shipping & Waterways, Sarbananda Sonowal has announced major initiatives aimed at enabling the waterways potential of Nagaland. The announcement was made during the Stakeholder's Conference organised by the Inland Waterways Authority of India, Ministry of Ports, Shipping & Waterways held at Chümoukedima in Nagaland today. The conference was attended by Chief Minister Minister Neiphiu Rio, Deputy Chief Minister, Yanthungo Patton; Tourism Minister of Nagaland, Temjen Imna Along; MP of Lok Sabha, S S Jamir; MP of Rajya Sabha, Phangnon Konyak, Vice Chairman of IWAI, Sunil Singh; and MLAs & Advisors of the Nagaland government, Commissioner & Secretary, Transportation Department of Government of Nagaland among other senior officials from the Government of India as well as the Government of Nagaland. Mr Sonowal also announced the development of Tizu-Zunki ( National Waterways 101), adding that Tizu Zunki River will be harnessed for Economic Development of Nagaland, to enable Cargo & Passenger Transport. He urged both the Inland Waterways Authority of India (IWAI) and the Transport Department of Government of Nagaland to work together to study for navigation feasibility. Mr Sonowal also announced to take initiatives to develop the immense tourism potential of Doyang River lake with community jetties as well as study feasibility of Ro Pax ferries. This will boost the tourism potential of the state, he added.

**SWEDISH OPEN**

In Swedish Open tennis, India's Sumit Nagal will take on Elias Ymer of Sweden in the Men's singles round of 32 clash at the Båstad Tennis Stadium in Sweden today. In the Men's double's clash, Sumit Nagal with Karol Drzewiecki of Poland will face France's Alexandre Müller and Luca Van Assche this evening. Indian tennis star Nagal will look forward to gain confidence ahead of the Paris Olympic Games 2024. This season, Nagal has clinched two Challenger titles, including the Heilbronn Challenger and the Chennai Challenger. The men's Swedish Open is an ATP Tour 250 tennis tournament currently being held in Båstad, Sweden.

**MODI- TRIBUTE**

Prime Minister Narendra Modi today paid tributes to renowned political leader K. Kamraj on his birth anniversary. In a social media post, Prime Minister Modi said that Mr Kamraj's contribution to sectors like education remain unparalleled and the government

**INDIA-PELESTINE**

India today released the first installment of 2.5 million dollar to the United Nations Relief and Works Agency, UNRWA, for Palestine refugees for the year 2024-25. India's Permanent mission at UN, in a X post said today that India has pledged to contribute 5 million dollar to support the UN agency's core programmes and services. This includes healthcare, education, relief and social services provided to the Palestinian refugees. It said, over the years, in its endeavor to support the Palestinian refugees and their welfare, India has provided financial support to the tune of USD 35 million till 2023-24 for UN Agency's core programmes and services provided to Palestinian refugees. During the recent UNRWA Pledging Conference held in New York, India announced that in addition to financial assistance, it will provide medicines to UNRWA based on the Agency's specific request, and reiterated its call for a safe, timely and sustained supply of humanitarian assistance to the people of Palestine.

**JAISHANKAR-MAURITIUS**

External Affairs Minister Dr.S.Jaishankar will embark on a two-day official visit to Mauritius beginning today. During the visit, the Minister will call on Prime Minister of Mauritius Pravind Jugnauth and will hold bilateral meetings with other senior ministers of the Mauritius. He will also engage with other prominent Mauritian leaders. According to the Ministry of External Affairs, this visit will provide an opportunity for both sides to comprehensively take stock of various facets of the bilateral relationship. The Ministry said, the visit underscores the importance of the India Mauritius relationship, and is a reflection of India's 'Neighbourhood First Policy', Vision SAGAR, and commitment to the Global South. It also reaffirms the continued commitment of both countries to

strengthen the multi-dimensional bilateral relationship and deepen close people-to-people ties.

**SC - HINDENBURG**

Supreme Court has dismissed a review petition filed against its January 3 verdict refusing to form any SIT or group of experts to conduct an investigation into the Adani-Hindenburg issue. After perusing the review petition, a bench comprising Chief Justice of India DY Chandrachud and Justices JB Pardiwala and Manoj Misra said that there is no error apparent on the face of the record. In its January 3 order, the Supreme Court had said that reports prepared by third-party organisations such as the Organized Crime and Corruption Reporting Project (OCCRP) and Hindenburg Research cannot be regarded as conclusive proof. It had said that the reliance placed by PIL litigants on newspaper articles or reports by third-party organisations does not inspire confidence to question the comprehensive investigation undertaken by the SEBI. The apex court said that the facts in the case did not warrant a transfer of investigation from the SEBI and asked the market regulator to take its investigation to a logical conclusion in accordance with the law. The Supreme Court cautioned against the use of unverified and unrelated material in the filing of public interest litigations (PILs), adding that pleas lacking adequate research and relying on unverified and unrelated material tend to be counter-productive. The apex court had asked SEBI and other investigative agencies of the Union government to probe into allegations of short selling resulting in loss of investors' value.

**Kharif Crop Sown**

India's Kharif crop sowing has crossed Five Hundred 75 lakh hactare as on today. Ministry of Agriculture and Farmers Welfare in its data said that over 62 lakh hactare under pulses cultivation reported compared to around 50 lakh hactare during the corresponding period of last year. While, oilseeds cultivation reported over one hundred 40 lakh hactare that was over one hundred 15 lakh hactare during the corresponding period of last year. The Ministry said Paddy crop area sown increased to

over one hundred 15 lakh hectare that was over 95 lakh hectare in previous year duration.

**REV. TRUMP - VP NOMINEE**

Former US President Donald Trump has been officially nominated as Republican presidential candidate. His nomination became official after he secured majority of votes from Republican National Committee delegates in Milwaukee last night. This marks Mr Trump's third consecutive run after winning in 2016 and losing to President Joe Biden in 2020. US Presidential election in scheduled in November this year. Mr Trump announced Ohio Senator JD Vance as his vice presidential running mate. 39-year old Vance brings to the ticket experience in the US military. He is a former venture capitalist and author of "Hillbilly Elegy", an autobiography. By picking Senator Vance, Mr Trump is showing he's really focusing on key states in the Midwest that are up for grabs in the next election, like Pennsylvania, Michigan, and Wisconsin. Mr Vance's selection comes at a turbulent time for the campaign, following an assassination attempt on Mr Trump at a rally on Saturday.